# భర్తీ

ఉదయం పది గంటలు కావస్తోంది.

రెండేసి గదులున్న నాలుగు వాటాల్లోనూ మధ్య తరగతి కుటుంబాలే కాపురాలున్నాయి. ఓ వాటాముందు నల్లగా నిగనిగా మెరుస్తూన్న సైకిల్ స్టాండ్ వేసివుంది. దీని యజమాని అప్పర్ డివిజన్ గుమాస్తా అయిన శ్రీనివాస్ ఆఫీసుకి వెళ్ళటానికి రెడీ అవుతున్నాడు. మధ్య మధ్య భార్యని కేకలు వేస్తున్నాడు.

"గీతా నాబెల్టు కన్పించటం లేదు"

" .... ........ "

"నా బూట్ పాలిష్ చేయనట్టుంది"

" ... ........ ...... .... "

"ఈ వెధవ షర్టుకి బటన్స్ లేవు. ఇంతకీ లోపల నువ్వు ఏం చేస్తున్నట్లు"

"గిన్నెలు కడుక్కుంటున్నాను"

"అదంతా తర్వాత చూసుకోవచ్చు కానీ ఇలారా"

గీత చేస్తున్న పని ఆపి చేతులు కడుక్కొని పైట కొంగుకి తుడుచుకుంటూ వచ్చింది, చూడండీ ఈ రెండు గదుల భవంతిలో మిరు ఏమూల

నుండి పిలిచినా నాకు వినిపిస్తుంది. అర వక్కరలేదు. లేకపోతే మీబెల్టు నే పెట్టుకోనుగా కనుక మిరు పెట్టిన చోటునే వుంటుంది, వెతుక్కొండి. ఇంక బూట్లు రాత్రే పాలిష్ చేశాను మహాశయా అదిగో అక్కడున్నాయి. ఇంక చాలా మరేమన్నా కావాలా"

"గీతాదేవిగారూ నా ప్రశ్నలన్నింటికీ యేక బిగిన ఇన్ని జవాబులా!"

చిన్నపిల్లాడిలా అమాయకంగా ముఖం పెట్టాడు శ్రీనివాస్.

"అలా పెట్టకండి. మరీ ముద్దు వచ్చేస్తున్నారు. నేను మంచిదాన్ని కాను"

శ్రీనివాస్ బిగ్గరగా నవ్వేశాడు.

"గీతా నువ్వు నేనుగా నేను నువ్వుగా పుట్టివుంటే ఎలా వుండే దంటావ్"

"బ్రహ్మాండగా వుండేది కానీ .. మిమ్మల్ని మాత్రంనేను చస్తే పెళ్లి చెసుకునే దాన్ని కాదు"

"ఏం ఎందుకని?"

"మిలాంటి మొద్దబ్బాయిని ఏ ఆడపిల్లా ఇష్టపడదు"

"ఎలాంటి అబ్బాయిలని ఇష్టపడతారు మీ ఆడపిల్లలు ముసలి సినిమా హీరొలనా"

"ఛీ ఛీ ఆ కాలం చెల్లిపోయింది కాని శ్రీవారూ ఇవాళ సాయంత్రం కాస్త త్వరగా ఇంటికి రావాలి"

"ఎందుకు?"

"షాపింగ్‌కి వెళ్లాలి"

"షాపింగ్‌కా అయితే నాకాఫీసులో చాలా పనివుంది"

"మిమ్మల్ని డబ్బు అడగను సార్"

"అయితే వస్తాను దేవిగారూ ఏం కొంటారు జాడీలా రాచ్చిప్పలా?"

"బంగారు" గుండిగలు మూతి బిగించేసింది గీత.

"దేవిగారికి కోపం వచ్చింది. నా కాఫీసుకి టైము అయింది కనుక యిప్పటికి శలవ్" బైటకివచ్చి సైకిల్ తీసుకుని రోడ్డెక్కాడు శ్రీనివాస్. అతను కన్పించే వరకూ చూస్తూ నిల్చుని ఆ తర్వాత తలుపు టిఫిన్‌బాక్స్ మర్చిపోయారే యిప్పుడెలా గుర్తువస్తే వెనక్కి వస్తారు. కానీ గుర్తు రాకుంటే?" గిలగిలాడిపోతోంది గీత మనస్సు

శ్రీనివాస్‌కి యిష్టమని యివాళ కారంగారెలు చేసింది గోపీకి కూడా పెట్టాలి. మరో రెండు యెక్కువ పెట్టు గీతా అన్నాడు భోజనంచేస్తూ.

ఈ గోపి అంటే గీతకి ఒళ్లుమంట. తనకి పెళ్ళి కానప్పుడు ఓసారి పెళ్ళి చూపులకి అంటూ వచ్చాడు. చక్కగా చేసి పెట్టిన టిఫెను తిన్నాడు. వెళ్ళాడు తండ్రివెళ్ళి అడిగితే నసుగుతూ చెప్పాడు "మీ అమ్మాయి నచ్చ లేదు" అని. అప్పుడు తన తండ్రికి యెంత కోపం వచ్చిందని. యింటికి వచ్చి ఆవేశపడిపోయాడు.

వీడి అందం ముందు నా కూతురు అందం చాలలేదా? అందం వున్నదని అడుక్కునేవాడి కూతుర్ని చేసుకోగలడా? ఆడపిల్లని చూసేప్పుడు వంశమూ మర్యాదా పిల్ల గుణగణాలూ కాక కేవలం శరీరపు రంగునా చూసేది యిలా నోరునొప్పి పెట్టే వరకూ తిట్టి తిట్టి అలిసి పోయాడు. గీతని యెందరో పెళ్లికొడుకులు వచ్చి చూశారా యేవో కొన్ని కారణాల వల్ల ఆ సంబంధాలు తప్పిపోయినా ఆ పెళ్లికొడుకుల గురించి యెన్నడూ ఆలోచించలేదు. ఆ ముఖాలు గుర్తులేవుకాని ఈ పెళ్ళికొడుకు ముఖం బాగాగుర్తుండిపోయింది. అతను యెక్కడున్నా ఓసారి కన్పిస్తే నాలుగూ చలిగెయ్యాలి. నువ్వు మహా అందగాడివిలే అని వెక్కిరించాలి నువ్వు కాదంటే నాకు వరుడే దొరకడా అని నిలదీయాలి,

ఇలా యెన్నెన్నో ఆలోచనలు గీత మనసులో తిరుగుతూ వుండేవి. యివన్నీ మర్చిపోక ముందే శ్రీనివాస్ వచ్చి చూడటం, గీతనే చేసుకుంటా ననటం, వెంటనే పెళ్లి అయి పోవటం. ఈ వూరు కాపురానికి రావటం జరిగి పోయింది శ్రీనివాస్ అలవాట్లనీ అభిరుచులనీ అర్థం చేసుకుని అతనికి అనుగుణంగా నడుచుకోవటంతో శ్రీనివాస్‌కి అయిదో ప్రాణం అయి పోయింది "ఏయ్ నల్లమ్మాయ్'' అని ఆటలు పట్టించి కవ్విస్తు నవ్విస్తు వుండే శ్రీనివాస్ గీతకి ప్రాణానికి ప్రాణం అయ్యాడు కను ముక్కు తీరు బాగున్నా శరీరపు రంగు కాస్త నలుపైనా ఆడపిల్లకి పెళ్లి కొంత సమస్యే కదూ అనుకుంటుంది. ఆ నల్లపిల్లలకి పెళ్లిళ్లు కావటం లేదూ అవుతున్నాయి. వాళ్ళ అదృష్టం బాగుంటే. యిలా రకరకాల వూహలతో ఆలోచిస్తునే వుంటుంది, ఓసారి శ్రీనివాస్ గీతకి చెప్పాడు.

"గీతా నా క్లాస్‌మేట్ ఒకతను కొత్తగా ఈ వూరికి ట్రాన్స్‌ఫర్ అయి వచ్చాడు వాడిని ఆదివారం భోజనానికి పిలుస్తున్నాను వంటకాలు రుచిగా వుండాలిసుమా' అన్నాడు. యెవరన్నా కొత్తవాళ్లు భోజనానికి వస్తారంటే గీతకి సరదా. వంటలు చాలా శ్రద్ధగా రుచిగాచేస్తుంది కొసరి కొసరి వడ్డిస్తుంది.

పదార్థాలుబాగున్నాయని వారంటేకొండెక్కినంత సంతోషపడి పోతుంది.

వంటంతా పూర్తిచేసి ఒక్కో పదార్థం కాస్త కాస్త నోట్లోవేసుకుని చూసింది,

'ఫర్లేదు. బాగున్నాయి తృప్తిగా అనుకుంది శ్రీనివాస్ స్నేహితుడితో వచ్చాడు. ముందుగానే వడ్డించి పక్కగా నిల్చుంది శ్రీనివాస్ భార్యని పరిచయం చేశాడు.

'గోపీ నా భార్య గీత. వంటలూ బాగా చేస్తుంది. అవన్నీ రుచిగా వుండి మితం తప్పి తినటంతో నేనింత లావు అయ్యానురా'

గోపీ స్నేహితుడి మాటలు వింటూనే గీత వైపు చూశాడు. గీత

కూడా నమస్కారం అంటూ తలెత్తి చూసింది.

ఎక్కడో ఈ అమ్మాయిని చూసినట్టుంది అనుకున్నాడు గోపి. యెంత ఆలోచించినా ఆ ఐక్కడో గుర్తురాలేదు. గీతకి కాస్సేపు అలానే అన్పించినా తర్వాత గుర్తు కొచ్చింది.

'ఆ.... నువ్వా.... గోపి' అనుకుంది కోపంగా.

గోపి శ్రీనివాసూ భోజనం చేస్తు కబుర్లు చెప్పుకోసాగారు.

'వంట బాగుందిరా శ్రీనివాస్....'

"అయితే యీ కాస్త కూర వేసుకో. యింకాస్త టొమాటో చట్నీ వేసుకోరా"

"వద్దులే"

"మోమాటపడకు. గీతా పెరుగుచట్నీ కూడా పట్టుకురా. వడ్డించు వాడికి'

రెండు నిముషాలు ఆలస్యంగావచ్చి వడ్డించి వెళ్లిపోయింది.

చట్నీ కలుపుతుంటూ గోపి అడిగాడు.

'శ్రీనివాస్‌ని భార్య మితభాషా!

'కాదు.!

'మరి...!

'నువ్వు కొత్తవాడివి కదరా గీతా.... కూర వడ్డించుకోలేదేం బాగుం దన్నావుగా పెరుగుచట్నీ!

'కారంగా వుందిరా యింక వద్దు అబ్బ మంచినీళ్లు.... యింకా.... యింకా!

'మిరపకాయ కొరికావా!

'లేదు .. కానీ .. యిందాక తిన్నది యిలా లేదే .. యిది .. ఇదీ.... మాట పూర్తిచేయకుండానే ఆగిపోయాడు శ్రీనివాస్.

శ్రీనివాస్ స్నేహితుడి మాటలు పట్టించు కోవటంలేదు గోపి కళ్ళ నుంచి జలజలానీళ్లు కారుతున్నాయి. గోపి ముక్కు యెగబీలుస్తున్నాడు. వంట గదిలో తలుపు పక్కన నిల్చుని ప్రతీకారం యిలా తీర్చుకున్నాలే అని తృప్తిగా చూడసాగింది గీత ఈసంతోషం యెంతోసేపు నిలవలేదు. కందిపోయిన గోపి ముఖం కళ్ళూ చూసేసరికి జాలిముంచుకొచ్చేసింది.

'ఛీ ఛీ .. నేను తప్పు చేశాను. యిలా చెయ్యకూడదు, అని పశ్చాతాపపడిపోయింది వెంటనే అల్మారాలోవున్న డబ్బాతెరిచి రెండు మైసూర్ పాకుముక్కలు తీసి భర్తని పిలిచి యిచ్చింది.

'ఇవెందుకు?! అన్నాడు అర్థంకానివాడిలా.

'ఆయన కివ్వండి! అంది తల వంచుకుని శ్రీనివాస్ స్వీటు తీసుకువెళ్ళి గోపికిచ్చాడు, అవి తింటూ నోటి మంట కాస్త తగ్గిన తర్వాత అన్నాడు. 'శ్రీనివాస్ నువ్వు అదృష్టవంతుడివిరా!

'నీకు మాత్రం యేమైంది. యెందరినో తిరస్కరించి అందమైన భార్యనే పొంద గలిగావు.!

గోపి పేలవంగా నవ్వాడు. యింకవస్తారా అంటూ లేచాడు.

'చూడు మీ శ్రీమతి రాగానే మా ఇద్దరినీ పిలవాలి! అన్నాడు.

'చూస్తాను' అంటూ వెళ్ళిపోయాడు. గోపి కాపురం పెట్టిన తర్వాత గీతా శ్రీనివాస్‌లు వారి పిలుపు కోసం చాలా యెదురు చూశారు. 'ఓ ఆదివారం రండి' అని చెప్పి వీళ్ళు బయలు దేరుతుండగా తనే వచ్చి 'సారీరా' మా విజయ ఆరోగ్యం బాగలేదు. అని వెళ్ళిపోయాడు. మళ్ళీ యెప్పుడూ పిలుపు లేదు. తనే వచ్చి కబుర్లు చెప్పి కాఫీలు తాగి వెళ్ళటం జరిగేది. శ్రీనివాస్ కోసం గీత యెప్పుడయినా స్పెషల్సు చేస్తే గోపికి కూడా యిస్తాను. బాక్సులో యెక్కువ పెట్టు అనటం అలవాటు. ఈ

రోజులా అలాగే చేసి టిఫెను బాక్సు తీసుకుపోవటం మర్చిపోయి వెళ్ళాడు. శ్రీనివాస్ వెనక్కి వస్తాడేమో అని యెదురు చూసింది. గీత ఒంటి గంటకి ఓ స్నేహితుడి యెరువు స్కూటర్ తీసుకుని గోపీని కూడా యెక్కించుకుని మరీ వచ్చాడు.

"గీతా మా యిద్దరికీ టిఫిను పెట్టి టీ చెయ్యి. టైము ఎక్కువ లేదు" అని హడావుడి పెట్టాడు.

"గీతా అలాగే చేసింది". స్నేహితులిద్దరూ టిఫెన్ తినసాగారు.

"గోపీ రోజు రోజుకి అదోలా అవుతున్నావు యేమైందిరా, ఒంటరి సంసారం. ఆర్థిక యిబ్బందులు లేవు అయినా యెలాగో మారుతున్నా వెందుకు?"

"జీవితం అంటే విసుగు పుడుతోంది. ఆడదంటే గౌరవం పోతోంది. విజయని కావాలని కోరి చేసుకున్నాను జీవితం స్వర్గతుల్యం అవుతుందని భ్రాంతి పడేను. కానీ నాకల ఒక్కటి నిజం చేసుకోలేక పోతున్నాను విజయకి నేనంటే ప్రేమ లేదు. అభిమానమున్నా లేదు తను కావాలన్నవి యెన్ని అమర్చినా తృప్తి లేదు. నావాళ్ళంటే గౌరవం లేదు. నా దగ్గరే వుండే అమ్మనీ తమ్ముడినీ బైటకి నెట్టేసింది. నా మాట నా యిష్టం చెల్లదు. యెంత సేపూ తన అందం తన సుకుమారం తన గ్లామరుకి తగిన వాడిని కానని యే శ్రీమంతుడి అందాల రాణో కావల్సిన అర్హత వున్న అదృష్టం బాగా లేక నా భార్య అయిందని ఒకటే వాపోతూ వుంటుంది. నేను యెంత ప్రయత్నించీ ఆమె భావాలని మార్చలేకపోయాను గోపీ భార్యకి అందం వుండాలి అని కోరుకున్నాను కానీ అందంతో బాటు మంచి స్వభావం కూడా వుండాలి యిది చాలా ముఖ్యం అన్న సత్యం అలా యెప్పుడూ సౌందర్యం మంచి స్వభావం యెప్పుడూ సౌందర్యం తాలూకు లోటుని 'భర్తీ' చేస్తుంది. కానీ సౌందర్యం మంచి స్వభావాన్ని 'భర్తీ' చెయ్యలేదు". దీర్ఘంగా నిట్టూర్చి అన్నాడు "ఔనా అన్నాడు పైకి. లోలో పల అనుకున్నాడు నల్లపిల్లి అయినా గీత.... నా దేవత ...

ఆంధ్రభూమి వారపత్రిక 22-2-81